# అడుగో- అతనే హంతకుడు

ప్రతాప రవిశంకర్

"ఒక హత్య చేస్తావా?" ఒకసారి అటూ ఇటూ చూసి అక్కడ ఎవ్వరూ లేరని నిర్ధారించుకున్న తర్వాత చూడామణిని అడిగాడు మహాబలి.


"హత్యా!" భయంగా అడిగాడు చూడామణి.

"అవును. భయపడాల్సింది ఏమీ లేదు. ఈ నగరంలో రోజూ ఎన్ని హత్యలు జరుగుతూ వుంటాయి. వాటిల్లో ఇదొకటి" తేలిగ్గా అన్నాడు మహాబలి.

మౌనంగా వుండిపోయాడు చూడామణి.

తిరిగి తనే చెప్పాడు మహాబలి.

"డబ్బు సంపాదించటం అనుకున్నంత తేలికయిన పని కాదు.



అందుకు ఏం చెయ్యటానికయినా సిద్ధంగా వుండాలి. ఒక కప్పు టీ కోసం హత్యలు చేసేవాళ్ళు నాకు చాలామంది తెలుసు. ఎందుకో ఈ అవకాశం నీకివ్వాలనిపించింది. ఎందుకో నాకూ తెలీదు. ఏమంటావ్?"

చూడామణి ఆలోచనలో పడ్డాడు.

"సిగరెట్టు కాలుస్తావా?"

తలూపాడు చూడామణి.

"నీ బ్రాండేమిటో నాకు తెలీదు. నా దగ్గర రెడ్‌విల్స్ వున్నాయి. ఇష్టమయితే కాల్చు" అంటూ మహాబలి షర్టు జేబులోంచి సిగరెట్టు ప్యాక్ తీసి ఇచ్చాడు.

చూడామణి ఒక సిగరెట్‌ను పెదవుల మధ్య పెట్టుకున్నాక లైటర్‌తో దాన్ని వెలిగించి 'మగాడు ధైర్యంతో బతకాలి" అన్నాడు చిన్నగా నవ్వి.

"ఇంతకీ ఎవర్ని హత్య చెయ్యాలి?" పొగ బయటకు వదిలి అడిగాడు చూడామణి.

"ఐతే సిద్ధపడినట్టేనన్నమాట"

"అని కాదు. ఊరికే అడిగాను. కొంచెం ఆలోచించుకోవాలి."

"నీ యిష్టం. బలవంతం ఏమీలేదు. నీకు ఉద్యోగం లేదనీ, ఆర్థిక ఇబ్బందుల్లో వున్నావనీ తెలిసి నీకు చెప్పాను.

"అన్నీ నిజమే. కానీ నేనో మనిషిని హత్య చేయగలనా?" సందేహిస్తూ అన్నాడు చూడామణి.

"వెరీ సింపుల్. అనుమానం వద్దు. చాలా ఈజీగా చెయ్యగలవు. నువ్వు హత్య చేసే మనిషి బలవంతుడు కాదు. ఒకే ఒక్క పోటు, ఎటునుంచి పొడిచినా చావటం ఖాయం. ప్రతిఘటన వుండదు. ఎందుకంటే నువ్వు కత్తితో పొడిచి చంపుతావని ఆ మనిషికి తెలీదు. అదంతా తర్వాత చెబుతాను. ఇంకా ఆలోచించుకోవాలా?" మహాబలి అడిగాడు.

"అవును. ఆలోచించుకోవాలి".

"ఐతే వెళదాం పద".

"ఎక్కడికి?"

"నువ్వు తీరిగ్గా ఆలోచించుకునే చోటికి".

ముందుకు కదిలాడు మహాబలి. అతన్ని అనుసరించాడు చూడామణి.

పేరుకు తగ్గట్టే మహాబలి బలంగా వున్నాడు. లావుగా వున్నందువల్ల కొంచెం పొట్టిగా కనిపిస్తాడు. నిజానికి అతను



## బిపాసా థియరీ

'స్త్రీ శరీరంలో ఒక సొగసు, మర్మం వుంటాయి. పదేపదే తెరపై అందాన్ని ఆరబోస్తే ఆ సౌందర్యంలోని మ్యాజిక్ పోతుంది' – ఇది బిపాసా ఉవాచ. ఆమె నటించిన ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద 'ఢాం' అనేసరికి ఈమధ్య బిపాసా డిప్రెషన్‌లోకి వెళ్లింది. పొద్దస్తమానం జిమ్‌లో ఎక్సర్‌సైజ్‌లు చేసి మరింత స్లిమ్‌గా మారిపోతూ వుంది. ఈసారి కెమెరా ముందు కొత్తగా కనబడాలని ఆమె ఆశ. అయినా బిపాసా మాత్రమే కనిపిస్తే చాలుతుందా. మంచి హీరో, డైరెక్టర్ ఇవన్నీ కూడా కుదరాలి కదా!

పొట్టి కాదు. నల్లటి ప్యాంటు వేసుకుని నల్ల చారల పసుపుపచ్చ రంగు పొట్టిచేతుల షర్టును ప్యాంటులో దోపుకున్నాడు. నడుముకు బెల్టు లేదు. ఎడమ చేతికి పెద్ద చెయిను వున్న చవుకబారు వాచీ. నున్నటి బోడిగుండు. పెద్దవిగా వున్న చెవులు. మెడమీద రెండు ముడతలు. నల్లగా తారు డబ్బాలో ముంచి తీసినట్టు వున్నాడు.

చూడామణి కూడా దాదాపుగా అతనంత పొడుగూ వున్నాడు కానీ అంత లావుగా లేడు. కానీ గట్టి శరీరం. ఏడాది క్రితం వరకూ అతను జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తున్నందువల్ల శరీరం కండలతో మెలి తిరిగి వుంది.

నడుస్తున్న వాడల్లా మహాబలి ఓ బార్ అండ్ రెస్టారెంట్ ముందు ఆగాడు. చూడామణిని అక్కడే వుండమని చెప్పి తను లోపలకు వెళ్ళి పావుగంట తర్వాత చేతుల్లో కేరీ బేగ్‌లతో వచ్చాడు నవ్వుకుంటూ – ''ఇది లేనిదే నాకు పని జరగదు'' అన్నాడు పెద్దగా నవ్వి.

చూడామణి కూడా నవ్వి ''ఆటో ఎక్కుదామా?'' అని అడిగాడు. ఇంకా ఎంతదూరం నడవాలో తెలీక.

మహాబలి రోడ్డున ఖాళీగా వెళుతున్న ఆటోని ఆపి ఇద్దరు ఎక్కినాక ఏదో అడ్రసు చెప్పాడు.

ఆటో కదిలింది.

అక్కడ రోడ్డుమీద చీకటిగా వుంది. వీధి దీపాలు అక్కడా అక్కడా వెలుగుతున్నాయి.

ఆటోలో వెళుతున్నంతసేపూ ఇద్దరూ మాట్లాడుకోలేదు. ఎవరికి వారే ఆలోచిస్తూ కూర్చున్నారు.

ఆ సాయంత్రం వేళ మహాబలికీ, చూడామణికీ రైలు స్టేషన్ దగ్గర పరిచయమయ్యింది. క్రమంగా మాటలు కలిపి కొంచెంసేపటికే ఇద్దరూ మంచి మిత్రులయ్యారు. మహాబలికి ఎవరితోనైనా ఇట్టే స్నేహం చేసుకోగలిగిన నేర్పరితనం వుంది. చూడామణి ఆరోజు ఉదయమే ఆవూరికి వచ్చాడు.

ఇంటర్మీడియట్ రెండుసార్లు ఫెయిలయ్యాడు చూడామణి. అంతటితో అతడి చదువు ఆగిపోయింది. అప్పటినించీ అతను ఇంట్లో డబ్బులు కాజేసి, అప్పులు చేసి పేకాట ఆడటానికి బాగా అలవాటుపడ్డాడు. బాగా అప్పులు అయినాయి. తీర్చే దారిలేదు. అప్పుల వాళ్ళ వత్తిడి ఎక్కువ అయింది. దీనికితోడు ఈమధ్య అతనో అమ్మాయిని ప్రేమించాడు. అతని దురదృష్టం ఏమిటంటే ఆ అమ్మాయి పేదరికంలో వుంది. కోరికలు ఎక్కువ. తన కోరికలు తీర్చమని అతడిని వేధిస్తోంది. ఆ కోరికలన్నీ ఆర్థికపరమైనవే. ఈ విషయాలన్నిటినీ మహాబలితో చెప్పుకున్నాడు చూడామణి. అప్పుడు చెప్పాడు మహాబలి ఒక హత్యచేస్తే యాభైవేలు ఇస్తానని.

ఆటో ఒక ఇంటిముందు ఆగింది.

మహాబలి దిగి చూడామణిని కూడా దిగమన్నాడు ఆటోవాడికి డబ్బులిచ్చి.

చిన్న మేడ. రంగు వెలిసిపోయి వుంది. గేటు నెట్టుకుని లోపలకు వెళ్ళి కుడివైపు నుంచి పైకి వున్న మెట్లు ఎక్కాడు మహాబలి. అతడి వెనకే చూడామణి.

పైన ఒక చిన్న గది వుంది. చేతిలో వున్న కేరీ బేగులను కిందపెట్టి గది తాళం తీశాడు మహాబలి.

తలుపులను నెట్టుకుని లోపలకు వెళుతున్నప్పుడు ''ఇదేనా మీ ఇల్లు'' అనడిగాడు చూడామణి.

''కాదు. నా ప్రయివేటు రూం'' అన్నాడు మహాబలి చిన్నగా నవ్వి.

గది లోపల ఒక చెక్క బల్ల. రెండు ఇనప కుర్చీలున్నాయి. గోడకు మధ్యలో తలుపుల్లేని అల్మరా... ఒక గోడకు లక్ష్మీదేవి బొమ్మ వున్న రెండేళ్ళనాటి క్యాలెండర్ వేలాడుతోంది. ఒక గోడకు పైగా చిన్న కిటికీ.

స్విచ్ నొక్కాడు మహాబలి.

ట్యూబ్‌లైటు కాంతి గదినంతటినీ పరుచుకుంది.

''త్వరగా పని ముగించుకుందాం మిత్రమా'' అంటూ ఫ్యాన్ స్విచ్ నొక్కాడు మహాబలి.

ఇద్దరూ చెరో కుర్చీలో కూర్చున్నారు.

కేరీ బేగ్‌లో వున్న సరంజామాను బయటకు తీశాడు.

మేన్షన్ హవుస్ బ్రాందీని రెండు గ్లాసుల్లోకి వంచి నిండా సోడా పోశాడు. ఒక గ్లాసును చూడామణికిచ్చి తనో గ్లాసు తీసుకున్నాడు.

చూడామణి చిన్నగా తాగుతుంటే ''భయం పోవటానికి ఇది మంచి మందు'' అన్నాడు మహాబలి నవ్వుతూ.

బావుందన్నట్టు చూడామణి కూడా చిన్నగా నవ్వాడు.

''మందు తాగుతున్నప్పుడు ఇది నాకు తప్పని సరి'' అంటూ సిగరెట్టు ముట్టించాడు మహాబలి. చూడామణికి ఇవ్వబోయాడు కానీ అతను సిగరెట్టు తీసుకోలేదు. సున్నితంగా తిరస్కరించాడు.

బ్రాందీ తాగుతూ ఆలోచించాడు చూడామణి. మహాబలి అతన్ని డిస్టర్బ్ చెయ్యలేదు.

ఉన్నట్టుండి అడిగాడు చూడామణి – మహాబలిని.

''ఇంతకీ ఆ మనిషి పేరేమిటి? ఎందుకు హత్య చెయ్యాలి!''

మహాబలి తమాషాగా నవ్వి ''అవసరమా?'' అని అడిగాడు.

''నిజానికి అవసరం కాదు. జనరల్ క్యూరియాసిటీ. హత్యకు గురవుతున్నాడంటే అతను చేసిన నేరం ఏమిటో తెలుసుకుందామని'' చిన్నగా అన్నాడు.

''నువ్వు చెప్పింది నిజమే. అతను అని ఎందుకు అనుకుంటున్నావ్?''

''అంటే?''

''ఆడది కాకూడదా?'' నవ్వేడు మహాబలి.

''ఓ ఆడదాన్ని నేను హత్య చేయాలా?'' అడిగాడు చూడామణి.

''కంగారుపడకు. కాదులే, మగవాడినే''.

''నేరం ఏమిటి?''

''చెబితేగాని హత్య చెయ్యవా?''

''అని కాదు. తెలుసుకుందామని''

''సరే చెబుతానులే. అదో కథ'' అంటూ సిగరెట్టు పొడి రాల్చి చెప్పడం మొదలుపెట్టాడు మహాబలి.

''నా పేరు మహాబలి. తెలుసు కదూ? నేను రోజుకోరకం ఉద్యోగం చేస్తుంటాను. ఒక్కోసారి ఏ ఉద్యోగం చెయ్యను. అప్పుడప్పుడు చిల్లర దొంగతనాలు చేస్తూ వుంటాను. ఈమధ్యనే ఓ దొంగతనం నేరానికి నాలుగు నెలల జైలుశిక్ష పడింది. నాలుగు నెలలు జైల్లో గడిపి వచ్చాను. నాకు పెళ్లయ్యింది. నా భార్య పేరు వేదవతి. అందంగా వుంటుంది. నాకు పిల్లల్లేరు. ఈ నాలుగు నెలల్లోనే జరగాల్సినదంతా జరిగిపోయింది'' ఆగాడు మహాబలి.

''ఏం జరిగింది?'' కుతూహలంగా అడిగాడు చూడామణి.

''వేదవతి మరో మగాడితో అక్రమ సంబంధం పెట్టుకుంది'' బాధగా చెప్పాడు మహాబలి.

మౌనం వహించాడు చూడామణి ఏం చెప్పాలో తెలీక.

''జైలుకు వెళ్ళటం నాకు కొత్తకాదు. ఐనా వేదవతి ఎప్పుడూ ఇలాంటి పని చెయ్యలేదు. ఇదే మొదటిసారి. ఇందులో వేదవతి తప్పు లేదు. వాడెవడో డబ్బును ఎరగా చూపి ఆమెను లొంగదీసుకుని వుంటాడు. అందుకే వాడు బతగ్గూడదు'' కొంచెం కసిగా అన్నాడు మహాబలి.

''ముందు నువ్వు నాకో విషయం చెప్పు. నువ్వు జైలుకు వెళ్ళినప్పుడు మా వదిన ఏం చేసేది? ఏదయినా పని చేసేదా?'' చూడామణి అడిగాడు.

''అవును. ఏదయినా థియేటర్ సెంటర్లో పూలు అమ్మేది... లేకపోతే నాలుగిళ్లలో ఏదయినా పని చేసేది.. తనూ బతకాలి గదా!''

''మరయితే ఆ మగాడితో సంబంధం ఎట్లా ఏర్పడింది?''

''అదా.. వెరీ సింపుల్... వేదవతి వాళ్లింట్లో పనికి కుదిరింది. అప్పుడే ఎట్లాగో వాడు దీన్ని లొంగదీసుకున్నాడు.''

''ఎవరా మనిషి?''

''తెలుసుకున్నాను. రైలు స్టేషన్ దగ్గర ఏదో చిన్న వ్యాపారం చేస్తాడు''.

ఉలిక్కిపడ్డాడు చూడామణి.

''పేరేమిటి?'' గబుక్కున అడిగాడు.

''రామజోగి'' చెప్పాడు మహాబలి.

''రామజోగా?!'' కంగారుగా అన్నాడు ఉలిక్కిపడి చూడామణి.

''ఏం? తెలుసా నీకు?'' మహాబలి అడిగాడు అతన్ని అనుమానంగా చూస్తూ –

''తెలీదు, ఎక్కడో ఆ పేరు విన్నట్టు వుంటేనూ''

''ఇంతేకదా... ఇంతకీ ఆయన మనిషి మంచివాడుగానే వున్నాడు. నాకంటే పెద్దవాడు. ఎందుకీ పనిచేశాడో తెలీటం లేదు. అయినా శిక్ష తప్పదు'' కోపంగా అన్నాడు మహాబలి.

''హత్య తప్పదా?'' అడిగాడు చూడామణి.

''నీ వల్ల కాకపోతే చెప్పు... నువ్వు కాకపోతే ఇంకెవరిచేతనైనా చేయిస్తాను. హత్య తప్పదు. నేనొచ్చిన తర్వాత కూడా వాడు నా ఇంటికి వస్తూనే వున్నాడు''.

''ఒక వార్నింగ్ ఇవ్వకపోయావా?'' అన్నాడు చూడామణి.

''ఇచ్చాను. విన్లేదు... బాగా వ్యామోహంలో పడివుండాలి... పాపం ... చావుక్కూడా సిద్ధపడ్డాడు.''

''ఇక నే వెళతాను'' అన్నాడు చూడామణి మందు తాగటం పూర్తయిన తర్వాత.

''ఇంతకీ వొప్పుకున్నట్టేనా?'' అడిగాడు మహాబలి.

తలూపాడు చూడామణి... రెండు నిముషాలకు అక్కడినించి కదిలాడు.

''రేపు ఉదయం ఫోన్ చెయ్యి'' చెప్పాడు మహాబలి.

***

తలుపు మీద చిన్నగా చప్పుడు చేశాడు మహాబలి.

కొంచెం సేపటికి తలుపు తెరుచుకుంది.

తలుపు తెరిచిన ఆమె అతన్ని గుర్తుపట్టనట్టు ''ఎవరు కావాలి?'' అనడిగింది అతడి నున్నటి బోడిగుండును చూస్తూ –

''మహాబలి'' అన్నాడు మహాబలి వస్తున్న నవ్వును ఆపుకుంటూ –

''లేడు'' అన్నది వేదవతి అతడ్ని పరిశీలనగా చూస్తూ –

''ఎక్కడికెళ్ళాడు?''

''తెలీదు. రెండ్రోజుల క్రితం వెళ్ళాడు. ఇంతవరకూ ఎక్కడ వున్నాడో తెలీదు. ఎప్పుడొస్తాడో తెలీదు. ఒక్కసారి ఫోన్ కూడా చెయ్యలేదు.''

మహాబలి ఇంట్లోకి తొంగిచూశాడు. ముందు గదిలో ఫ్యాన్ కింద పడక్కుర్చీలో పడుకున్న ఒకాయన కునుకు తీస్తున్నాడు. తెల్లటి బట్టలు వేసుకున్నాడు. సన్నగా ఆకలిచావుల దేశంనుంచి వచ్చినవానిలా వున్నాడు.

''ఎవరాయన? మీ బంధువా?'' అడిగాడు మహాబలి ఆమెను.

''ఎవరైతే నీకెందుకు? నీ పని నువ్వు చూసుకో... ఇంతకీ నువ్వెవరు?'' అన్నది వేదవతి విసుగ్గా...

''నాపేరు జీవరత్నం.. మహాబలి స్నేహితుడిని.. ఈమధ్యనే జైలునుంచి విడుదలయ్యాను'' అన్నాడు కొంచెం నవ్వి.



రైతులకి విదేశాల్లో శిక్షణ ఇవ్వాలనే ఆలోచన కలిగింది మంత్రిగారికి

''ఏమయ్యా మన నియోజకవర్గంలో ఎంత మంది రైతులున్నారు?'' అడిగాడు పిఏని.

''సుమారు పాతికవేలమంది సార్'' చెప్పాడు పిఏ.

''ఫారిన్ వెళ్లడానికి ఎంతమంది ముందుకొస్తారు?''

''సుమారు యాభైవేలమంది''

''నువ్వూ జైలుపక్షివేనా?'' అన్నది వేదవతి ఈసడింపుగా.

మహాబలి చిలిపిగా నవ్వి ''మళ్లీ వస్తాను'' అని అక్కడినుంచి కదిలాడు.

***

గోడనున్న గడియారం పది గంటలు కొట్టింది. మధ్య గదిలో కూర్చున్నాడు చూడామణి. గంటల చప్పుడు విన్న తర్వాత చూడామణి వంటగదిలోకి వచ్చి ''బావగారు ఇంకా రాలేదేం?'' అనడిగాడు అక్క లక్ష్మీదేవిని.

''ఆయనకు ఎన్ని రాచకార్యాలు? ఎన్ని రాసలీలలు?'' అన్నది దీర్ఘం తీస్తూ -

''అంటే ఏమిటో అర్థమయ్యేట్టు చెప్పు'' అన్నాడతను...

''అంటే అరవైలో ఇరవైరా తమ్ముడూ... ఈమధ్య మీ బావ లవ్‌లో పడ్డాడు ఓ పనిమనిషితో... నాలుగు నెల్ల క్రితం నాన్నకు వొంట్లో బాగోలేదని నేను మనింటికి వచ్చానా? అప్పుడు మొదలయ్యింది ఈ వృద్ధ ప్రణయం''.

''తెలిసి మరి నువ్వూరుకున్నావా?''

''చేసేదేముంది? షాపులోనే కూర్చుంటున్నాడో లేకపోతే దానింట్లోనే పడుకుంటున్నాడో ఇంట్లో వున్న ఆడపక్షిని నాకేం తెలుస్తుందీ... తిరిగి తిరిగి ఎప్పటికో ఇల్లు చేరతాడు. అదేమంటే ''నీకు పిల్లల్లేరుగా'' అంటాడు. ఈ వయసులో ఆయనకేదో డజన్లకొద్దీ పిల్లలు పుట్టబోతున్నట్టు.''

''నేనడిగేదా?'' అన్నాడు చూడామణి.

''వద్దు.. బాధపడతాడు... ఆయనకు వయసెక్కుడుందీ... అదే పొమ్మంటుందిలే... దానికి మొగుడు లేడూ... వాడే భయపెడతాడు..'' అన్నది లక్ష్మీదేవి.

వీళ్లిద్దరూ ఇలా మాట్లాడుతున్నప్పుడే సన్నగా రివటలాగా వున్న రామజోగి లోపలకు వచ్చాడు చిన్నగా నడిచి.

* * *

''కత్తి బావుందా?'' అడిగాడు మహాబలి దాన్ని చూడామణికి చూపించి.

''బావుండటానికి ఇదేమైనా తాజ్‌మహలు బొమ్మా?'' అన్నాడు చూడామణి.

''కాదనుకో... బాగా పదునుగా వుందా?'' అన్నాడు మళ్లీ.

''ఉంది... ఎంత?'' అనడిగాడు.

''ఎంతయితేనేం? దెబ్బకు ఖాళీ...'' అంటూ నవ్వేడు మహాబలి...

సాధారణంగా ఏ షాపులో అయినా దొరికే కత్తి అది. కత్తి పిడిమీద షాపు పేరు అంటించిన స్టిక్కర్ వుంది.... తళతళ మెరుస్తోంది.

''ఆ మనిషిని చూపిస్తాను. రేపే పని పూర్తి చెయ్'' అన్నాడు మహాబలి.

కత్తిని జేబులో పెట్టుకున్నాడు చూడామణి.

* * *

కానిస్టేబుల్ శవాన్ని వెల్లికిలా తిప్పి ''వీడిపేరు మహాబలి సార్... పాత నేరస్థుడు'' అన్నాడు ఇన్స్పెక్టర్ శివపాదంతో...

మహాబలి శవం అతని ఇంటికి ఎదురుగా కొంచెం దూరంలో వుంది.... గుండెలో దిగబడి వుంది కత్తి... అప్పటికే చాలా నెత్తురు కారిపోయి వుంది...

అప్పుడే తెల్లారింది. రోడ్డున వెళ్లేవాళ్లు మహాబలి శవం దగ్గరకు వచ్చి చూస్తున్నారు. మహాబలి శవం దగ్గర మేన్షన్ హవుస్ బ్రాందీ వాసన కొడుతోంది...

''హత్య రాత్రి పదకొండు గంటల ప్రాంతంలో జరిగి వుంటుంది'' అన్నాడు పోలీసు డాక్టరు.

''కత్తి పిడిమీద వేలిముద్రలున్నాయి'' అన్నాడతను.

ఇన్‌స్పెక్టర్ శివపాదం కత్తిని కర్చీఫ్‌తో పట్టుకుని తీసి జాగ్రత్తగా మూటకట్టాడు.

మహాబలి భార్య వేదవతి భర్త శవంమీద పడి పెద్దగా శోకాలు పెడుతూ ఏడ్చింది.

శివపాదం ఆమెను కొన్ని ప్రశ్నలు అడిగాడు.

అక్కడినుంచి శివపాదం ఓ ఫ్యాన్సీ షాపుకు వెళ్ళాడు.

కర్చీఫ్‌లో వున్న కత్తిని చూపించి ఆ కత్తిని కొన్న మనిషి గురించిన వివరాలు అడిగాడు. అతను ఓ బుక్ తెరిచి ఆ కత్తిని కొన్న మనిషి అడ్రసు చెప్పాడు.

చూడామణి -- 163 లలితానగర్, జామై ఉస్మానియా ఏరియా.

ఎడ్రసు నోటు చేసుకున్నాడు శివపాదం.

కత్తి పిడిమీద వేలిముద్రలను పరీక్షకు పంపించాడు.

వాళ్ళు తిరిగి మహాబలి దగ్గరకు వచ్చేసరికి అక్కడ వాళ్ళకోసం ఎదురు చూస్తూ ఒకతను నిల్చుని వున్నాడు.

అతను శివపాదానికి నమస్కరించి ''నాపేరు భగవాన్‌దాసు'' అన్నాడు. ఆ తర్వాత ఇద్దరూ కొంచెంసేపు మాట్లాడారు.

మహాబలి శవాన్ని తరలించారు.

* * *

సరిగ్గా రెండు రోజుల తర్వాత చూడామణి ఇంట్లోనుంచి బయటకు వస్తున్నప్పుడు ఇన్‌స్పెక్టర్ శివపాదం - భగవాన్‌దాస్‌తో కలిసి వచ్చి

''మహాబలిని కత్తితో పొడిచి చంపినందుకు నిన్ను అరెస్టు చేస్తున్నాను'' అన్నాడు.

చూడామణి ఉలిక్కిపడి ''నాకేమీ తెలీదు'' అన్నాడు. అక్కడే రామజోగి కూడా వున్నాడు.

''బుకాయించి ప్రయోజనం లేదు... కత్తి పిడిమీద నీ వేలిముద్రలున్నాయి. నీ బావ రామజోగిని హత్య చేయించటానికి ముందుగా భగవాన్ దాసును ఎన్నుకున్నాడు. తర్వాత ఎందుకో మనసు మార్చుకున్నాడు. నువ్వూ మహాబలి బార్ దగ్గర హత్య గురించి మాట్లాడుకోవటం భగవాన్‌దాస్ చూశాడు. నీ గురించి ఎంక్వయిరీ చేశాడు. నువ్వు రామజోగి బావమరిదివనే విషయాన్ని మహాబలితో చెప్పాడు. అప్పుడే మహాబలికి నీమీద సందేహం కలిగింది. అతను తెలివి తక్కువ వాడు కాదు. అందుకే షాపులో కత్తిని నీ పేరుతో నీ అడ్రసుతో కొన్నాడు. అందువల్లనే నువ్వు ఇంత సులభంగా దొరికిపోయావ్'' అన్నాడు శివపాదం.

చూడామణి కళ్ళముందు ఆ క్షణంలో మహాబలి కదిలాడు. ★



## నీళ్లు తాగితే కారం తగ్గదా?

ఆహారంతో పాటుగా కారాన్ని తీసుకుంటాం. అయితే అది మనం తినగలిగే స్థాయిలో వుంటేనే. కారం తక్కువయితే ఫర్వాలేదు గానీ, కాస్త ఎక్కువయిందా! ఇంక అంతే... నోరు మంటమండి దాన్ని ఏ రకంగా తగ్గించుకోవాలా అని విశ్వ ప్రయత్నాలు చేస్తుంటాం. ముందుగా ఓగ్లాసెడు నీళ్లు గడగడా తాగేసి 'ఆఁ...హు...' అంటూ వుంటాం. అయినా కారంమంట తగ్గదు. దీనికో కారణముంది. కారంలో నూనెతో కలిసిన జిడ్డు పదార్థం ఉంటుంది. నూనె, నీళ్లు కలవవు కనుకనే నీళ్లు తాగినా కారం వల్ల వచ్చిన మంట అంత త్వరగా తగ్గదు. నోరు కారం అయినప్పుడు చిన్న బన్‌రొట్టె ముక్క తింటే ఆ రొట్టె కారంలో ఉన్న జిడ్డు పదార్థాన్ని పీల్చుకుంటుంది. కారం ధాటిని తగ్గించడానికి నోట్లో చిన్న ఉప్పు బెడ్డ వేసుకుంటే కారానికి ఉప్పు విరుగుడులా పనిచేస్తుంది. అలాగే కారంగా ఉంటే స్పూన్ చక్కెర తిన్నా ఫలితం కన్పిస్తుంది.